రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 80. శ్రీ వినాయకా సకల సంస్తుతా

ప॥ శ్రీ వినాయకా సకల సంస్తుతా

శివకుమారా శక్తిసంయుతా

నాగాభరణా నాట్యగణపతీ

పార్వతి నందన ప్రణమామ్యహం ॥శ్రీ॥

చ॥1 ఆదిశక్తి మానసపుత్రుడా

ఆదిశంకరుని గెలిచిన ఘనుడా

అమర వరాలు సాధించి

సిద్ధి గణపతిగ వెలసిన దేవా ॥శ్రీ॥

చ॥2 అసురుని ద్రుంచి అవని గాచితివి

పితరుల మొక్కిన పూజనీయుడవు

గణాధిపతివై గణుతి కెక్కితివి

బుద్ధిగణపతిగ వెలసిన దేవా ॥శ్రీ॥